

4

తెలంగాణ టూ ఆంధ్రా రేషన్ దందా

అంతా ఆ ఇద్దరే..?

అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేనా...?


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 365 శనివారం 22 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# చర్చకు సిద్ధమా...

## కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి రేవంత్ రెడ్డి సవాల్

### నారాయణపేటలో బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మోదీ 12 ఏళ్ల పాలన, మా 12 నెలల పాలనపై చర్చకు సిద్ధమా?

రూ.15 లక్షలు పంచుతామన్న మోదీ ఒక్కరికైనా ఇచ్చారా అని నిలదీత

పన్నెండేళ్లలో 24 కోట్ల ఉద్యోగాలు వచ్చాయా అని ప్రశ్న

ఆనాడు వైఎస్ అక్రమంగా కృష్ణా జలాలు సీమకు

తరలించుకుపోతుంటేసహకరించింది కెసిఆర్ కదా?

జగన్‌ను ఇంటికి పిలిచి భోజనం పెట్టి

సీమ ఎత్తిపోతలకు సహకరించింది నువ్వు కాదా?

ఇది తెలంగాణకుద్రోహం కాదా? ఆయన చేసిన పాపం ఇప్పుడు రాష్ట్రాన్ని

వెంటాడుతున్నది ఆ పదేళ్లు సాగునీటి మంత్రులుగా ఉన్నది కెసిఆర్,

హరీశ్‌రావులే కాదా? పదేళ్లు పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు

ఎండబెట్టారు ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామంలో మేం పోటీ చేయం౫ా

డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఉన్న గ్రామంలోనే మీరు పోటీ చేస్తారా?

2లో.



## ఎస్‌సి,ఎస్‌టిల స్వయం ఉపాధికి

# రూ.3వేల కోట్లు

- రెండు నెలల్లో పథకాలు అమలు చేయాలి అద్దెలు, డైట్ చార్జీలు పెండింగ్‌లో పెట్టవద్దు
- అటవీ భూముల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త): సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ల క్ష్యం.. సంక్షేమ శాఖలో పథకాల అమలుకు ఎన్ని నిధులైన ఖర్చు చే సేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం గా ఉందని డిప్యూటీ సీఎం భట్టి వి క్రమార్క మల్లు అన్నారు. శుక్రవా రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మై నారిటీ, సంక్షేమ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. గత దశాబ్ద కాలంగా పా లించిన వారు ఎస్సీ, ఎస్టీ యువతకు స్వయం ఉపాధి పథకాలు పూర్తిగా పక్కన పెట్టారని, రూ. 3,000 కోట్ల బడ్జెట్ తో ఎస్సీ, ఎస్టీ యువతకు రెండు నెలల వ్యవధిలో స్వయం ఉపాధి పథకాలు అం దించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను కోరారు. ఈ భారీ ఉపాధి పథకాలకు సంబంధించిన ప్రణాళికలను వేను వెంటనే సిద్ధం చేయాలని సం బంధిత శాఖ అధికారులు అందరినీ ఆదేశించారు. మిగతా 2లో...

# జగన్ వస్తే గౌరవించుకోవద్దా?

## మీరంతా చంద్రబాబు వద్దకు క్యూ కట్టలేదా?: జగదీశ్ రెడ్డి

చంద్రబాబు, రేవంత్, కాంగ్రెస్, బీజేపీల వల్ల తెలంగాణకు ద్రోహం జరిగిందన్న జగదీశ్ రెడ్డి

ఏపీ దోపిడీతో తెలంగాణలో నీటికి కటకట ఏర్పడే పరిస్థితి నెలకొందని మండిపాటు

కేసీఆర్ ను విమర్శించేందుకు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సిగ్గుండాలని వ్యాఖ్య



2లో.

# కృష్ణా యాజమాన్య బోర్డు భేటీ వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త): కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం వాయిదా పడింది. సమావేశానికి తాము హాజరుకాలేమని, వాయిదా వేయాలని ఏపీ అధికారులు కోరారు. దీంతో సమావేశాన్ని సోమవారానికి బోర్డు వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం జరుగనుంది. మిగతాది 2లో...




# ఆ రెండు కేసులూ కొట్టేయండి

## హైకోర్టులో కెటిఆర్ రెండు వేర్వేరు పిటిషన్లు



హైదరాబాద్, ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త): భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. బంజారాహిల్స్, ముషీరాబాద్ పీఎస్‌లలో నమోదైన కేసులు కొట్టేయాలని కోరారు. సీఎం రేవంత్‌ను అవమానించారంటూ కాంగ్రెస్ కార్యకర్త ఫిర్యాదుతో బంజారాహిల్స్ లో కేసు నమోదైంది. బిల్డర్లు, కాంట్రాక్టర్ల వద్ద సీఎం రూ.2500 కోట్లు తీసుకున్నట్లు కేటీఆర్ ఆరోపణలు చేశారంటూ కాంగ్రెస్ కార్యకర్త బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిగతా

# భాషల మధ్య ఎలాంటి శత్రుత్వం లేదు..

## . ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 98వ అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళనలో ప్రధాని



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త): జాతీయ విద్యా విధానం కింద హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందంటూ తమిళనాడు ప్రభుత్వం, కేంద్రం మధ్య మాటల యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయ భాషల మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని, ప్రతి భాష ఒకదానినొకటి సుసంపన్నం చేసిందని అన్నారు.

మిగతా 2లో...

# కేసీఆర్ పై హైకోర్టులో పిటిషన్

కేసీఆర్ పై పిటిషన్ వేసిన విజయ్ పాల్ రెడ్డి

అసెంబ్లీకి రాకపోతే వేటు వేయాలని పిటిషన్

కేసీఆర్ అసెంబ్లీకి రాకున్నా స్పీకర్ ఎలాంటి ప్రొసీడింగ్స్ చేపట్టలేదని విమర్శ



# మిర్చి రైతులకు ఊరట..

## మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్లో 25 శాతం ఉన్న సీలింగ్ ఎత్తివేత!

మిర్చి ఉత్పత్తి వ్యయం మార్కెట్

ధరకు మధ్య తేడా సవరింపు

ఢిల్లీలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి

శివరాజ్సింగ్ చౌహాన్‌తో కేంద్రమంత్రులు

రామ్మోహన్నాయుడు, పెమ్మసాని



2లో.

# ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా భారతీయ అమెరికన్ కాశ్ పటేల్ నియామకం



ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త): అమెరికా దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) డైరెక్టర్‌గా భారతీయ అమెరికన్ కాశ్ పటేల్ నియామకానికి సెనేట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో ఆయన 'ఎక్స్' వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికన్లకు ఎవరైనా హాని తలపెట్టాలని చూస్తే సహించేది లేదని పేర్కొన్నారు.ఎఫ్‌బీఐ తొమ్మిదో డైరెక్టర్‌గా తనను నియమించడం ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉందని కాశ్ పటేల్ అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అటార్నీ జనరల్ పామ్ బోండీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన ఎఫ్‌బీఐ దేశ ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీగా ఉండేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కాశ్ పటేల్ పేరును అలస్కాకు చెందిన రిపబ్లికన్లతో పాటు పలువురు డెమోక్రట్లు వ్యతిరేకించారు. అయితే, 51-49 ఓట్ల తేడాతో ఆయన నియామకం జరిగింది. ఎఫ్‌బీఐ డైరెక్టర్ పదవిని చేపట్టిన తొలి హిందూ, భారతీయ అమెరికన్ కాశ్ పటేల్ కావడం గమనార్హం.

# చర్చకు సిద్ధమా...

## కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి రేవంత్ రెడ్డి సవాల్

**నారాయణపేట ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త):** పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 11 ఏళ్ల మోడీ పాలన, ఏడాది కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిలకు సిఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. దీనిపై కెసిఆర్, కిషన్‌రెడ్డిలు చర్చకు రావాలని ఆయన సూచించారు. చర్చలో తాను ఓడితే ముక్కు నేలకు రాస్తానని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బిజెపి నుంచి కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎవరొస్తారో రావాలని, బిఆర్ఎస్ నుంచి కెసిఆర్ వస్తారో కొడుకును, అల్లుడిని పంపిస్తారో చెప్పాలని ప్లేస్, డేట్ చెప్పాలని చర్చకు తాను సిద్ధమని సిఎం రేవంత్ తెలిపారు. కెసిఆర్ గట్టిగా కొడతానంటున్నావ్ గట్టిగా కొట్టడానికి అది ఫుల్లా, హాఫా కొట్టాలనుకుంటే ముందుగా మీ బిడ్డను, కొడుకును, అల్లుడిని కొట్టు మమ్మల్ని కొడితే మా కార్యకర్తలు ఊరుకుంటారా? అని సిఎం రేవంత్ అన్నారు.నారాయణపేట జిల్లాలో ఎమ్మెల్యే ఫర్ణికారెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ ప్రజాపాలన బాగాలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలిచ్చామని, రూ.21 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశామని ఆయన చెప్పారు. ఆర్టీసిలో మహిళలకు 600 బస్సులను అప్పగించి వారిని ఓనర్లను చేశామన్నారు. రూ.5వేల కోట్లతో కొడంగల్, వెయ్యి కోట్లతో నారాయణపేట అభివృద్ధి పనులు ప్రారంభించుకున్నామని ఆయన పేర్కొన్నారు. ఏడాదికి 5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామన్నారు. పరిశ్రమలు, ప్రాజెక్టులు రాకుండా బిఆర్ఎస్, బిజెపి అడ్డుకుంటుందని ఆయన మండిపడ్డారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మక్తల్, నారాయణపేట్, కొడంగల్ ప్రాజెక్టులను మొదలు పెట్టానని రేవంత్ పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను ఐదేళ్లలో పూర్తి చేసే బాధ్యత తనదేనని రేవంత్ అన్నారు. ఆనాడు వైఎస్‌కు ఊడిగం చేసి కృష్ణా జలాలను సీమకు తరలించుకుపోయేందుకు సహకరించింది నువ్వు కాదా కెసిఆర్ అని సిఎం రేవంత్ ప్రశ్నించారు. వైఎస్ కుమారుడు జగన్ మోహన్ రెడ్డిని ఇంటికి పిలిపించి పంచభక్ష్య పరమాన్నాలు పెట్టి ఆరు గంటల పాటు చర్చించి రాయలసీమ ఎత్తిపోతల ద్వారా నీళ్లు తరలించుకు పోతుంటే చూస్తూ ఊరుకుంది నువ్వు కాదా, ఇది ద్రోహం కాదా అని రేవంత్ ప్రశ్నించారు. నువ్వు చేసిన పాపం ఇవాళ రాష్ట్రాన్ని వెంటాడుతుందని ముఖ్యమంత్రి ఆరోపించారు. పదేళ్లలో సాగునీటి మంత్రులుగా ఉన్న ది హరీష్, కెసిఆర్ కాదా అని ఆయన అన్నారు. ఈ పాపం మీది కాకపోతే ఇంకెవరిదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. నీళ్లు రాయలసీమ తరలించుకుపోతే నిధులు కెసిఆర్ కుటుంబం తరలించుకుపోయిందని సిఎం రేవంత్ మండిపడ్డారు. పదేళ్లలో పాలమూరు ప్రాజెక్టులు ఎందుకు కట్టలేదని ఆయన అన్నారు.

పేదవాడి ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్లు అని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3,500ల ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ రోజు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసు కున్నామని పదేళ్లుగా పాలమూరు జిల్లా ఎందుకు నీళ్లు రాలేదని, పాలమూరులో ఎందుకు పాడి పంటలు కనిపించలేదని సిఎం రేవంత్ ప్రశ్నించారు. పదేళ్లుగా పాలమూరు ప్రాజెక్టులను కెసిఆర్ ఎందుకు పూర్తి చేయలేదన్నారు.

పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టును పడావుపెట్టి కెసిఆర్ పాలమూరు జిల్లాను ఎడారిగా మార్చారని ఆయన ఆరోపించారు. మక్తల్ నారా యణపేట కొడంగల్ ప్రాజెక్టుకు అనుమతి తెస్తే తనపై కోపంతో దానిని పడావు పెట్టారన్నారు.

బిఆర్ఎస్‌కు సూటిగా సవాల్ విసురుతున్నానని, ఏ ఊర్లో తాము ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామో ఆ ఊర్లో తాము పోటీ చేస్తామని సిఎం రేవంత్ పేర్కొన్నారు. ఏ ఊర్లో బిఆర్ఎస్ నాయకులు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారో అక్కడ మీరు పోటీ చేయాలని బిఆర్ఎస్ నాయకులకు సిఎం సవాల్ విసిరారు. తండ్రి, కొడుకు, అల్లుడు, బిడ్డ కాకుల్లా పొడుస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా బిసి కులగణన నిర్వహించామని ముప్పై ఏళ్లుగా పరిష్కారం కానీ, ఎస్సీ ఉపకులాల సమస్యకు పరిష్కారం చూపామని సిఎం రేవంత్ తెలిపారు. ఇవన్నీ కెసిఆర్ కళ్లకు కనిపించడం లేదా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.కుట్రలు చేస్తున్న వారికి బుద్ధి చెప్పాలికుట్రలు చేస్తున్న వారికి బుద్ధి చెప్పాలని, పాలమూరు పచ్చగా కనబడితే వాళ్ల కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని సిఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మీ బిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటే వాళ్లు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. వాళ్ల కడుపులు మండుతున్నాయ్, మీరు బాధపడొద్దు కన్నీరు పెట్టుకోవద్దు, ప్రభుత్వం నుంచి నిధులు ఇచ్చి పాలమూరును అభివృద్ధి చేసుకుందామని సిఎం రేవంత్ పిలుపునిచ్చారు. కొందరు కడుపులో కత్తులు పెట్టుకొని బయలుదేరి మనపై కుట్రలు చేస్తున్నారని వారికి మీరు సరైన గుణపాఠం చెప్పాలని సిఎం రేవంత్ సూచించారు.

రాష్ట్రంలో మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి వీలుగా ప్రతి జిల్లా, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తొలి దశలో జిల్లా కేంద్రాల్లో ఆ తర్వాత ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్కో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసు కోవడానికి ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రభుత్వ భూమిని గుర్తించాలని సిఎం అధికారులను ఆదేశించారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో దేశంలోనే మొట్టమొదటిదిగా నారాయణపేట జిల్లా అప్పకపల్లిలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. తెలంగాణలో కోటి మంది మహిళల్ని స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేర్చాల్సిన అవసరం ఉందని సిఎం రేవంత్ పేర్కొన్నారు.కోటి మందిని చేర్చుకొని అవకాశం వస్తే ఏదో ఒకరోజు మహిళలం దరూ ఔటర్ రింగ్ రోడ్డు మొత్తం మన మహిళా శక్తిని ప్రపంచానికి చాటుదామని సిఎం రేవంత్ పిలుపునిచ్చారు. ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రిని కూడా ఆహ్వానిద్దామన్నారు. మహిళా సంఘాలకు ఇప్పటికే అనేక పనులు అప్పగించామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ, స్కూళ్లల్లో పిల్లల యూనిఫాంలను కుట్టించే కార్యక్రమాలను అప్పగించామన్నారు. ఐకెపీ కేంద్రాలు మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్నాయన్నారు. మహిళా సమాఖ్యల ద్వారా 600 బస్సులు ఆర్టీసికి అద్దెకు నడిపించే కార్యక్రమం ప్రారంభమయ్యిందన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారి తెలంగాణలో 1000 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను పెట్టే అవకాశం కల్పించామన్నారు.

## జగన్ వస్తే గౌరవించుకోవద్దా?

### మీరంతా చంద్రబాబు వద్దకు క్యూ కట్టలేదా?: జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త):** :తెలంగాణకు జరిగిన ద్రోహానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలు బాధ్యులని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి అన్నారు. నీటి వాటాల విషయంలో రేవంత్ ప్రభుత్వానికి కనీస సోయి కూడా లేదని మండిపడ్డారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో వాటాకు మించిన నీళ్లను ఏపీ తీసుకెళుతోందని చెప్పారు. సాగర్ ఎడమ కాలువ కింద సాగు, తాగునీటికి ఇబ్బంది పడే పరిస్థితి తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ దోపిడీతో తెలంగాణలో నీటికి కటకట ఏర్పడే పరిస్థితి నెలకొందని అన్నారు.

కృష్ణా నీళ్ల దోపిడీ జరుగుతోందని, అడ్డుకోవాలని హరీశ్ రావు సలహా ఇస్తే... కాంగ్రెస్ నేతలు ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలపై మాట్లాడటం మానేసి... కేంద్ర ప్రభుత్వాన్ని, చంద్రబాబును ప్రశ్నించాలని సూచించారు. మన హక్కుగా ఉన్న 123 టీఎంసీల నీటి గురించి మాట్లాడాలని చెప్పారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ తెలంగాణకు వస్తే గౌరవించుకోవద్దా? అని ప్రశ్నించారు. మీరంతా చంద్రబాబు వద్దకు క్యూ కట్టలేదా? అని అడిగారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో సాగు, తాగు నీటికి ఎప్పుడూ ఇబ్బంది రాలేదని జగదీశ్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టుల విషయంలో చంద్రబాబు, జగన్ ఒకే వైఖరితో ఉన్నారని చెప్పారు. తెలంగాణలో కేసీఆర్ ప్రాజెక్టులు కడుతుంటే కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారని దుయ్యబట్టారు. పోతిరెడ్డిపాడును వ్యతిరేకించిన బీఆర్ఎస్ పార్టీ ఆనాడు రాజశేఖరరెడ్డి కేబినెట్ నుంచి బయటకు వచ్చిందని చెప్పారు. సర్పంచ్ కి కూడా సమాధానం చెప్పలేని స్థాయి కాంగ్రెస్ నేతలదని... వీళ్లా కేసీఆర్ గురించి మాట్లాడేది అని మండిపడ్డారు. కేసీఆర్ ను విమర్శించేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సిగ్గుండాలని అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉండి రాష్ట్రానికి రావాల్సిన నీళ్లు సాధించడం చేతకాదా? అని ప్రశ్నించారు.

## కృష్ణా యాజమాన్య బోర్డు భేటీ వాయిదా

(మొదటి పేజి తరువాయి)

ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సమాచారం అందించామని అధికారులు వెల్లడించారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలిస్తున్నదని, వెంటనే అడ్డుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు. రెండు ప్రాజెక్టుల పరిధిలో 35 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో బోర్డు చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన శుక్రవారం మధ్యాహ్నం సమావేశం ఏర్పాటు చేసింది. అయితే ఏపీ విజ్ఞప్తితో సమావేశం వాయిదాపడింది. అయితే కృష్ణా, గోదావరి జలాలను ఏపీ తరలించుకుపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించిన విషయం తెలిసిందే. 666 టీఎంసీలకు గాను ఏపీ ఇప్పటికే 657 టీఎంసీలను వినియోగించుకున్నదని, తెలంగాణకు 343 టీఎంసీలకు గాను 220 టీఎంసీలు మాత్రమే వినియోగించుకోవడం ప్రభుత్వ అసమర్థతేనని మండిపడ్డారు. ఇప్పటికైనా సర్కారు కండ్లు తెరిచి రైతుల పంటలు కాపాడలంటే తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నీటి విడుదలను వెంటనే బంద్ చేయించాలని డిమాండ్ చేశారు.

# మిర్చి రైతులకు ఊరట..

**హైదరాబాద్, ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త):** ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశామన్నారు. దిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. మిర్చి ఎగుమతులు, ఏపీ మిర్చికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే అంశంపై భేటీలో చర్చించామని అన్నారు. సమస్య చెప్పిన వెంటనే కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందించారు. ఎగుమతిదారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. మార్కెట్ ధర, ఉత్పత్తి ఖర్చుకు మధ్య తేడా పరిశీలిస్తామన్నారు. ఏపీలో మిర్చి రైతులు కష్టాల్లో ఉన్నారని చెప్పాం. రాయలసీమ, గుంటూరు, పల్నాడు జిల్లాల మిర్చి రైతులకు లబ్ధి కలిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని రామ్మోహన్ నాయుడు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజ్ఞప్తితో ఏపీ మిర్చి రైతుల సమస్యలపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి చర్యలు చేపట్టినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. మిర్చి రైతుల సమస్యలను సీఎం చంద్రబాబు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని, మిర్చి ఎగుమతులు పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. మిర్చి రైతుల సమస్యలపై శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సుదీర్ఘ సమావేశం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. మిర్చి ఉత్పత్తి వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం లెక్కిస్తే రూ. 11,600 వచ్చిందని.. అంతకంటే ఎక్కువ మొత్తంలో రైతులకు అందేలా చర్యలు తీసుకుంటు న్నారని వెల్లడించారు. గతంలో మాదిరిగా ఇప్పుడు మిర్చి ఎగుమతులు జరగడం లేదన్నారు. మిర్చి ఎగుమతులు పెంచడం గురించి కూడా ఇవాళ్టి సమావేశంలో చర్చించామన్నారు. రాష్ట్రంలో మిర్చి రైతులు, ఎగుమతిదారులతో సదస్సు పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. సదస్సు ద్వారా వచ్చిన సలహాలు, సూచనల ఆధారంగా మిర్చి ఎగుమతులు పెంచడంపై దృష్టి పెడతామన్నారు. మిర్చి రైతుల ఆదాయం ఎలా పెంచాలన్నదే అందరం ఆలోచిస్తున్నామని చెప్పారు. చంద్రబాబు నాయుడు నేరుగా ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తెచ్చారన్నారు. రైతుల కష్టం తెలిసిన వ్యక్తి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అని.. నిన్న ఢిల్లీలో లేనప్పటికీ మధ్యప్రదేశ్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏపీ సీఎంతో మాట్లాడారని తెలిపారు. ఈరోజు ఢిల్లీ వచ్చిన వెంటనే అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారన్నారు.మార్కెట్ రేటుకు, రైతుల పెట్టుబడి వ్యయానికి మధ్య ఉన్న గ్యాప్‌ను కేంద్రం నుంచి నిధులు తెచ్చి ఆదుకోవాలని చూస్తున్నామన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని రూ. 11,600 కంటే ఎక్కువగా నిర్ణయించాలని ఐసీఏఆర్‌ను కోరినట్లు చెప్పారు. మిర్చి ఎక్స్‌పోర్ట్స్ గతంలో జరిగినట్టు ఇప్పుడు జరగడం లేదని అన్నారు. మిర్చి పంట సేకరణను అత్యవసరంగా చేయిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్స్ స్కీం కింద 75? వరకు పొడిగిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఏపీలో మిర్చికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద క్వింటాల్‌కు 11600 లేదా ఉత్పత్తి వ్యయం జోడించి రూ.12,000

పైచిలుకు ధరను అందించాలని అడిగామన్నారు. ధర విషయంలో ఐసీఏఆర్ అధికారులకు కేంద్రమంత్రి ఆదేశాలిచ్చారని.. ఎగుమతులను స్థిరీకరించే అంశంపైన సమావేశంలో చర్చకు వచ్చిందన్నారు. ఎగుమతుల సమస్యను పరిష్కరించడానికి ఎగుమతి దారులతో సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మిర్చి రైతుల విషయంలో వీలైనంత త్వరగా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.




## భాషల మధ్య ఎలాంటి శత్రుత్వం లేదు..

(మొదటి పేజి తరువాయి) ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శుక్రవారంనాడు జరిగిన 98వ అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళనలో ప్రధాని మాట్లాడుతూ, భారత భాషల మధ్య ఎప్పుడూ శత్రుత్వం లేదని స్పష్టం చేశారు."భారతీయ భాషలన్నీ ఒకదానికొకటి సుసంపన్న చేసుకున్నాయి. భాషా ప్రాతిపదికగ విభజనలు తెచ్చే ప్రయత్నాలు జరిగినా భారతదేశ ఉమ్మడి భాషా వారసత్వం తగిన సమాధానం ఇచ్చింది. ఇలాంటి అపోహలకు దూరంగా ఉంటూ అన్ని భాషాల సమున్నతికి పాటుపడటం ఒక సామాజిక బాధ్యతగా మనమంతా గుర్తించాలి. ఆ దిశగానే ఈరోజు మరాఠీ భాషతో సహా దేశంలోని అన్ని ప్రధాన భాషల్లోనూ విద్యను ప్రభుత్వం ప్రమోట్ చేస్తోంది" అని ప్రధాని అన్నారు.మహారాష్ట్ర యవత మరాఠీలోనే హైయర్ ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, మెడికల్ స్టడీస్ చేస్తున్నారని చెప్పారు. లిటరేచర్ అనేది సమాజానికి అద్దంలాంటిదని, సమాజానికి ఒక నిర్దేశకత్వం చూపుతుందని వివరించారు.రిటరరీ సదస్సులు, సంస్థలు ఈ దిశగా కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద భాషా వైవిధ్యం కలిగి ఉందని, భాషా వైవిధ్యం మన ఐక్యతకు ప్రాథమిక ఆధారమని మోదీ అన్నారు. జాతీయ విద్యావిధానంతో త్రిభాషా సూత్రాన్ని విధించే ప్రయత్నంలో తమపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తున్నారంటూ తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్, డిప్యూటీ సీఎం ఉదయనిధి విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## ఆ రెండు కేసులూ కొట్టేయండి

(మొదటి పేజి తరువాయి)

ఎన్నికల ప్రచారంలో బాణసంచా కాల్చినందుకు ముషీరాబాద్ పీఎస్‌లో కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌పై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఎలాంటి కారణాలు లేకుండా పోలీసులు కేసులు నమోదు చేశారని పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు. సీఎంను దురుద్దేశ పూర్వకంగా అవమానించలేదని.. తన వ్యాఖ్యలతో శాంతిభద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లలేదన్నారు. ఈ పిటిషన్లపై తదుపరి విచారణను హైకోర్టు మార్చి 18కి వాయిదా వేసింది.

## కేసీఆర్ పై హైకోర్టులో పిటిషన్

**ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త):** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలయింది. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన కేసీఆర్... అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకోవాలని పిటిషనర్ కోరారు. ఫార్మర్స్ ఫెడరేషన్ కు చెందిన విజయ్ పాల్ రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ప్రజల పక్షాన అసెంబ్లీలో పోరాడాలని, అసెంబ్లీకి రాకపోతే ఎమ్మెల్యే సభ్యత్వంపై వేటు వేయాలని విజయ్ పాల్ రెడ్డి కోరారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించాలని, కేసీఆర్ నియోజకవర్గంలో వేరే వాళ్లను పోటీ చేయించాలని అన్నారు. 2023 డిసెంబర్ 16న ప్రతిపక్ష నేతగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టారని, ఆయన ఇప్పటి వరకు అసెంబ్లీకి రాకున్నా స్పీకర్ కానీ, ఆయన కార్యాలయం కానీ ఎలాంటి ప్రొసీడింగ్స్ చేపట్టలేదని పిటిషన్ లో పేర్కొన్నారు. ప్రజల గొంతుకను అసెంబ్లీలో వినిపించేందుకు ఎమ్మెల్యేల జీతాలు కూడా పెంచారని, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ బాధ్యతలను నిర్వహించలేకపోతే ఆయనను ఆ బాధ్యతల నుంచి తొలగించాలని కోర్టును కోరారు.

## ఎస్‌సి,ఎస్‌టిల స్వయం ఉపాధికి

# రూ.3వేల కోట్లు

(మొదటి పేజి తరువాయి)

సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకులాలకు సంబంధించి అద్దెలు, డైట్ బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. శాఖల వారీగా ఈ అంశాల్లో ఉన్న బకాయిల వివరాలు అడిగి తెలుసుకున్నారు.బకాయిలకు సంబంధించి శాఖల అధికారులు బాధ్యత తీసుకొని ఆర్థిక శాఖ నుంచి బిల్లులు ఎప్పటికప్పుడు మంజూరు చేయించుకోవాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ అధికారులు సంక్షేమ హాస్టలు, గురుకులాల్లో పర్యటన కార్యక్రమం నిరంతరం కొనసాగేలా సంక్షేమ శాఖ అధికారులు ఫాలో అప్ చేసుకోవాలని సూచించారు. పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ను సంక్షేమ శాఖల అధికారులు నిత్యం ప్రజా ప్రతినిధులు, సీనియర్ అధికారులకు గుర్తుచేసి కార్యక్రమం విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. సబ్ ప్లాన్ చట్టం ప్రకారం వివిధ శాఖల నుంచి ఎస్సీ, ఎస్టీ శాఖలకు రావలసిన నిధులపై కసరత్తు చేసి సీరియస్ గా ఫాలోఅప్ చేయాలని తెలిపారు. కేంద్ర పథకాలకు సంబంధించి ఎప్పటికప్పుడు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించి నిధులు రాబట్టడంలో వేగం పెంచాలని కోరారు. ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు అటవీ హక్కుల చట్టం కింద లక్షలాది మంది గిరిజనులకు భూ పంపిణీ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ భూముల అభివృద్ధికి ఎస్సీ ,ఎస్టీ శాఖల అధికారులు విద్యుత్తు, వ్యవసాయ, అటవీ, ఉద్యాన శాఖ అధికారులతో సంయుక్తంగా సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ భూముల్లో సోలార్ పవర్ ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని పెంచడం, అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు అవకాడో, వెదురు వంటి పంటల సాగుకు ప్రణాళికలు రచించి రాబోయే రెండు సంవత్సరాల్లో ఫలితాలు అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ ఆవాసాల్లో నిరుపయోగంగా ఉన్న ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేపట్టి ఆ వర్గాల ఆదాయం పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సంక్షేమ శాఖ అధికారులు ఆయా వర్గాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఏ సూచన చేసినా అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఎస్సీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, ఎస్టీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత, ఇరిగేషన్ సెక్రటరీ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టండి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా





**వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త):** సాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని వర్ధన్నపేట ఎస్సారెస్పీ ప్రధాన కాలువను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో నీటి లభ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సారె-స్పీ ప్రధాన కాలువ ద్వారా వర్ధన్నపేట, రాయపర్తి మండలాల్లోని రావూరు, ధూప తండా, కల్లెడ పర్వతగిరి తదితర గ్రామాలలోనినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొంటూ,రైతుల పంటలకు నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఇరిగేషన్ ఇంజనీర్ శంకర్ చౌహాన్ డిఈలు కిరణ్ కుమార్, ఎన్ రాజు ఏఈలు తదితరులు ఉన్నారు.

# రైతులకు క్రాఫ్ లోన్ అందించేందుకు ప్రణాళికలు తయారు చేయాలి

## - బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం



**వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త):** ఆర్ఓఎఫ్ఆర్ పట్టా భూములకి క్రాఫ్ట్ లోన్ పై బ్యాంక్ అధికారులతో కలెక్టరేట్ సమావేశ హాల్లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, డిటిడబ్ల్యూఓ సౌజన్య, లీడ్ బ్యాంకు అధికారి రాజు పాల్గొన్నారు. జిల్లాలో ఆర్ఓఎఫ్ పట్టాలు కలిగిన రైతుకు క్రాఫ్ లోను మంజూరీలో రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి, జిల్లా కలెక్టర్ బ్యాంకర్స్ తో మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్ లో బ్యాంక్ అధికారుల రూల్స్ అనుసరించి, వారికి నివేదికలు సమర్పించాలని డిటిడిఓను ఆదేశిస్తూ, రైతులకు క్రాప్ లోను పెండింగ్ లేకుండా చూడాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానికి క్రాప్ లోను అందించేందుకు ప్రణాళికలు తయారుచేసి, బ్యాంకర్స్ కు పంపించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళు శివ కళ్యాణ మహోత్సవానికి కలెక్టర్, ఎస్పీలకు ఆహ్వానం






గణపురం/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త): కాకతీయుల కళాక్షేత్రం భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో ఈనెల 26 నుండి 28 వరకు శివ కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. శుక్రవారం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె లను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు, చిట్యాల సీఐలు దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, దగ్గు మల్లేష్ లను మర్యాదపూర్వకంగా కలిసి కమిటీ ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలతో సత్కరించి, ఆలయ చిత్రపటాన్ని బహుకరించారు. వేడుకలకు ఆహ్వానించిన వారిలో కోటగుళ్ళు ఆలయ పోషకులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్, కొటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

## - ఆకస్మిక తనిఖీ చేపట్టిన వరంగల్ జిల్లా కలెక్టర్











వర్ధన్నపేట/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల్లో శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పర్యటించారు. వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి, పర్వతగిరి మండలంలోని చౌటపల్లి గ్రామాలలోని కర్షక సేవ సహకార సంఘాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సహకార సంఘాల ఎరువులను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లు మందులను, కోపరేటివ్ సొసైటీ రికార్డులను పరిశీలించారు. రైతులకు ఎంఆర్పి ధరలకే ఎరువులను విక్రయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా అదే సమయానికి ఎరువులు కొనుగోలు చేయడానికి వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. స్థానికంగా ఏమైనా సమస్యలు ఉన్నాయాని అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ యూరియా వినియోగించకుండా అవసరం మేరకే ఉపయోగించాలని సూచించారు.

---

నల్లబెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆకస్మికంగా సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇష్టపడి చదవి, భావి భారత పౌరులుగా ఎదగాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల ప్యాడ్స్, నోట్ బుక్స్ లను కలెక్టర్ అందించారు. వారి వెంట జిల్లా వ్యవసాయ అధికారి, అనురాధ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# వరంగల్ ఎన్ఐటి విద్యాసంస్థను సందర్శించిన పీఎంశ్రీ విద్యార్థులు

## - ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కష్టపడి చదివితే ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదువొచ్చు - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య







హనుమకొండ బ్యూరో/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త): విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని చదివినట్లయితే దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం వరంగల్ ఎన్ఐటిని పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాఠశాల జంటీకరణ(ట్వినింగ ఆఫ్ స్కూల్స్)లో భాగంగా సందర్శించారు. ప్రతిష్టాత్మక జాతీయ విద్యా సంస్థ అయిన వరంగల్ ఎన్ఐటి లోని సాంకేతిక, సాంకేతికేతర విభాగాలు, వివిధ ప్రాజెక్టులను పీఎం శ్రీ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు సందర్శించి వాటిని గురించిన వివరాలను ఎన్ఐటి ప్రొఫెసర్లతో పాటు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఐటి లోని ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో 9, 10, ఇంటర్మీడియట్ విద్య అనేది జీవితంలో ఎంతో ముఖ్యమైనదిగా తెలిపారు. ఆ మూడు సంవత్సరాలు కష్టపడి చదివినట్లయితే ఎన్ఐటి లాంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదువొచ్చన్నారు. ఆ మూడు సంవత్సరాల పాటు కష్టపడి చదివినట్లయితే జీవితంలో ఉన్నత స్థానానికి చేరతారని అన్నారు. వరంగల్ ఎన్ఐటి లాంటి విద్యాసంస్థల్లో చదవాలని ఉంటే జేఈఈ మెయిన్స్ రాయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని ఇంజనీరింగ్ మెడిసిన్ విద్యలో అభ్యసించేందుకు జేఈఈ, నీట్ లో మెరుగైన ర్యాంకులను సాధించాలన్నారు. దేశంలో అనేక ప్రతిష్టాత్మక ప్రభుత్వ ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటి విద్యాసంస్థలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బాగా చదివి వాటిల్లో సీట్లు సాధించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా విద్యాశాఖ వాసంతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థులకు పట్టణాలలోని విద్యా సంస్థలకు చెందిన విద్యార్థుల మాదిరిగా వారి జీవితాన్ని రూపుదిద్దుకుంటారని ఉద్దేశంతో పీఎం శ్రీ లో భాగంగా వరంగల్ ఎన్ఐటిని సందర్శించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని దానిని చేరుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎంతగానో వెచ్చిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులకు ఎన్ఐటిని సందర్శించేలా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు. అంతకుముందు వరంగల్ ఎన్ఐటీని సందర్శించి ఏం తెలుసుకున్నారని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అందుకు విద్యార్థులు స్పందిస్తూ ఎన్ఐటి విద్యాసంస్థల సందర్శించడం ద్వారా సాంకేతిక, విజ్ఞాన విషయాలను తెలుసుకున్నట్లు చెప్పారు. ఈ విద్యా సంస్థను సందర్శించడం ద్వారా భవిష్యత్తులో తాము కూడా ఇలాంటి విద్యాసంస్థలో చేరడానికి స్ఫూర్తిని కలిగించిందన్నారు. విద్యాసంస్థల్లో చదివేందుకు తాము తప్పకుండా కష్టపడి చదువుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎన్ఐటి స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాసాచార్య, నెహ్రూ యువ కేంద్ర జిల్లా కోఆర్డినేటర్ అన్వేష్, విద్యాశాఖ అధికారులతో పాటు సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు

## - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






హనుమకొండ బ్యూరో/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త): పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.

శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై 24 జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా, గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడుల నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మేర సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు లేదా నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అందే విధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలన్నారు. ప్రతి 2 గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అందుకు సంబంధించిన ప్రాథమిక సౌకర్యాలు కల్పనలో భాగంగా త్రాగునీరు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ గాను పోలీస్ శాఖచే తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బందికి పాసులు జారీ చేయడం జరిగిందన్నారు. 2 దఫాలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మరొకమారు ప్రాథమిక సౌకర్యాల, పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఏర్పాట్లను సిబ్బందిచే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పోలింగ్ బాక్స్ తరలించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు.

# సమాజంలో వాస్తవాలను ప్రచురితం చేసే హక్కు పత్రికలకే ఉంటుంది

- మీడియాలో చిన్న పెద్ద తేడాలు ఉండవు
- అధికార పార్టీ శ్రేణుల అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి
- జయశంకర్ జిల్లా టీఎస్ జేయూ డిమాండ్




భూపాలపల్లి/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త): సమాజంలోని వాస్తవాలను నిర్భయంగా రాసే హక్కు ప్రతీ పత్రిక స్వేచ్ఛకు ఉంటుందని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికీ లేదని అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో కొందరు అధికార పార్టీ నాయకులు మీడియాను చులకన చేస్తూ, పత్రికల్లో వివక్ష చూపేలా విమర్శలు చేయడాన్ని టీఎస్ జేయు పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రాసిన వార్తలు నిజం కాదనిపిస్తే ఖండిచాలి తప్పా, బెదిరింపులకు గురి చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమౌతుందన్నారు. తక్షణమే పత్రికలపై చేసిన వాక్యాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజాన్ని నిర్భయంగా రాసే హక్కు ప్రతి పత్రికకు ఉంటుందని పేర్కొన్నారు. పత్రికలలో చిన్న, పెద్ద తేడా ఉండదని గుర్తు చేశారు. మీడియాపై విమర్శలు చేసే ముందు ఆలోచించి మాట్లాడాలని, స్వార్థ ప్రయోజనాల కోసం మీడియాను విభజించి మాట్లాడటం సరికాదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కడపాక రవి, కోశాధికారి శేఖర్ నాని, జిల్లా సంయుక్త కార్యదర్శి, బొచ్చు భూపాల్, ఈసి మెంబెర్ కె.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి చెరువు మట్టిని ఇటుక బట్టీల యజమానులు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



**హనుమకొండ బ్యూరో/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త):** భద్రకాళి చెరువు పూడికతీత సారవంతమైన మట్టిని ఇటుక బట్టీల యజమానులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపు, తదితర అంశాలపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. చెరువు పూడిక తీత ఎంతవరకు వచ్చింది, రోజుకు ఎంత తరలిస్తున్నారు, మట్టి నాణ్యత, ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అనే వివరాలను సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మాట్లాడుతూ భద్రకాళీ చెరువు పూడికతీత మట్టిలో ఇప్పటివరకు నాలుగు లక్షల 60 వేల క్యూబిక్ మీటర్లను తీసుకెళ్లేందుకు దరఖాస్తులను తీసుకెళ్లారని అధికారులు తెలిపారు. ఈనెల 28వ, తేదీ వరకు గడువు ఉన్నందున మరిన్ని దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని తరలించేందుకు రూట్ సర్వేను రేపటికల్లా పూర్తి చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్నవారు త్వరితగతిన మట్టి తీసుకువెళ్లేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు పూడికతీత మట్టి తరలించే, మట్టి తీసుకువెళ్లేందుకు వచ్చే వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అప్రోచ్ రోడ్డు ఉండాలన్నారు. వాహనాల రాకపోకలకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాలు చోటు చేసుకోకుండా అధికారులు తగిన ఏర్పాట్లను చేయాలన్నారు. మట్టి తరలింపునకు మూడు షిఫ్టులలో పూడికతీత మట్టిని తరలించాలన్నారు. మట్టి తరలింపు సందర్భంగా చెక్ పోస్టును ఏర్పాటు చేసి, అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఇటుకల తయారీకి, రైతులు చెరువు మట్టిని వినియోగించుకోవచ్చునని అన్నారు. చెరువు మట్టి కావాలనుకునే రైతులు, ఇటుక బట్టీల యజమానులు ఇరిగేషన్ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా పివో అజిత్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, హనుమకొండ తహసిల్దార్ శ్రీపాల్ రెడ్డి, సీఐ సీతారెడ్డి, మున్సిపల్ డీఈ సంతోష్, మైనింగ్, రవాణా, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



**హనుమకొండ బ్యూరో/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త):** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాల్లో వచ్చేనెల(మార్చి) 5వ, తేదీ నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ, పాఠశాల విద్య, పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, పోస్టల్, ఆర్టీసీ, ఎన్పీడీసీఎల్, తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ అంశాలను కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ మార్చ్ 5వ, తేదీ నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ఎక్కడా ఇబ్బందులు కలుగకుండా, సంబంధిత శాఖలు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షల నిర్వహణకు మొత్తం 55 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 39,980 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను రాయనున్నారని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సంబంధిత తేదీలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటాయన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, తగిన పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. పరీక్ష ప్రశ్న పత్రాలు పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లడం, పరీక్ష అనంతరం జవాబు పత్రాలను పోస్ట్ ఆఫీస్ కు తీసుకెళ్లడం వరకు పరీక్ష అధికారులు పోలీస్ భద్రత మధ్యనే చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలు ఉన్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వారికి వైద్యసేవలను అందించే విధంగా ఏఎన్ఎంలు, ఆశాలు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష తేదీలలో విద్యార్థులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ అధికారులు తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల తేదీలలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ఆ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఈవో వాసంతి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఏసీపీ దేవేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ టూ ఆంధ్రా
# రేషన్ దందా
# అంతా ఆ ఇద్దరే..?



## అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేనా...?



తల్లాడ/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త): రేషన్ బియ్యం అక్రమ వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన బియ్యాన్ని అడ్డూ అదుపు లేకుండా ఆంధ్రా ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారాన్ని అరికట్టాల్సిన నిఘా సంస్థలు సైతం కనీసం పట్టించు కోవటం లేదని విమర్శలు ఉన్నాయి. టాస్క్ఫోర్స్ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో ఆంధ్రాకు చెందిన ఇద్దరు వ్యాపారులు అక్రమ వ్యాపారంలో ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది.

### అంతా ఆ ఇద్దరే..

ఏపీకి చెందిన ఇద్దరు వ్యాపారులు తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లోని మండలాల్లో బియ్యం అక్రమ రవాణా నిర్వహిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం జయంతి గ్రామానికి చెందిన రామారావు, రాజమం డ్రికి చెందిన రేషన్ డాన్ రామచంద్రయ్య కింద పనిచేస్తున్న తిరువూరు మండలం మునుకుళ్ల గ్రామానికి చెందిన చారి తెలంగాణ నుంచి ఆంధ్రాకు రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని వైరా, కొణిజర్ల, మధిర, ఎర్రుపాలెం, తల్లాడ, కల్లూరు, ఏన్కూరు, వీఎంబంజర సత్తుపల్లి తదితర మండలాల నుంచి రేషన్ బియ్యం అక్రమ రవాణ కొనసాగుతోంది. ఖమ్మం జిల్లాలోని పలు శాఖల అధికారులకు తాము నెలవారి మామూలు ఇస్తున్నామని తమను ఆపే వారే లేరంటూ ఆ ఇద్దరు వ్యాపారులు బహిరంగంగా మాట్లాడటం విశేషం. రాత్రివేళల్లో ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈ వ్యాపారులు నిర్భయంగా లారీల్లో రేషన్ బియ్యాన్ని లోడ్ చేసి ఆంధ్రా ప్రాంతానికి అక్రమ రవాణా చేయటం విశేషం. వైరా మండలంలోని గన్న వరంతో పాటు పలు గ్రామాల్లో ఉన్న వ్యాపారులు రేషన్ బియ్యాన్ని ఆయా వ్యాపారులకు అక్రమంగా రవాణా చేస్తున్నారు.

### అక్రమ రవాణాకు ఈ పాయింట్లే

ఖమ్మం జిల్లాలోని తల్లాడ, కల్లూరు, సత్తుపల్లి మండ లాల్లోని పలు పాయింట్లు కీలకంగా మారాయి. తల్లాడ మండలం గ్రామంలో,, బిల్లుపాడు,, ఓ , చిన్నకోరుకొండిలో ఓ వ్యాపారి తదితర వ్యాపారుల వద్ద నుంచి రాత్రి వేళలో బియ్యం అక్రమ రవాణా జరుగుతోంది. నిత్యం పదుల సంఖ్యల బొలెరో వాహనాల్లో, లారీల్లో ఈ బియ్యం రవాణా కొనసాగుతోంది. గ్రామాల్లో సేకరించిన బియ్యాన్ని పైన పేర్కొన్న గ్రామాల్లోని పాయింట్లు కు చేర్చి రాత్రి వేళల్లో లారీ బొలెరో వాహనాల్లో అక్రమ రవాణా చేస్తున్నారు. గన్నవరం సరిహద్దు నుంచి ఆంధ్ర రాష్ట్రంలోకి రేషన్ బియ్యం అక్రమ రమణా కొనసాగు తోంది. గత రెండు నెలల క్రితం గన్నవరంలో ఆకస్మిక దాడులు చేసిన టాస్క్ ఫోర్స్ అధికారుల తర్వాత అడ్రస్ లేకుండా పోయారు. అంతేకాకుండా కల్లూరు మండ లం పేరువంచ గ్రామంలోని ఓ రైస్ మిల్లుల్లో కూడా బియ్యం రీసైక్లింగ్ చేస్తున్నారని సమాచారం. ఇప్పటి కైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ,రేషన్ బియ్యం డీలర్లు, అక్రమ వ్యాపారువు చేస్తున్న అక్రమ రవాణాను అరికట్టాలని జిల్లా ప్రజలు కోరుతు న్నారు.

# కాంగ్రెస్ నాయకులకు సన్మానం





రాయపర్తి/ఫిబ్రవరి21 (జర్నలిస్ట్ వార్త): బీఆర్ఎస్ పార్టీని వీడి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,మండల మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు ను శుక్రవారం మండల కేంద్రంలో వారి నివాసంలో వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నారం గ్రామపార్టీ అధ్యక్షుడు చిట్టే ఎల్లేష్ మండల పార్టీ నాయకులు జనగాం యాకన్న, సారంగం,రాయపర్తి పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి ఉబ్బని అశోక్, అబ్బరిబోయినా నర్సయ్య, రాజిడి దయాకర్ రెడ్డి,జనగాం బిక్షపతి,కముటం వీరాస్వామి, మునిగల కొమురయ్య, అల్లాడి రాజు,అబ్బరబోయిన సోమరాజు,అయితే ప్రవీణ్,అల్లాడి కరుణాకర్,అల్లాడి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి




రాయపర్తి/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త):తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యమకారుల సంఘం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు ఎనగందుల శ్యాంసుందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉద్యమకారుల పురం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశానుసారము, జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ సూచనల మేరకు మండల కేంద్రంలో గల సబ్ పోస్ట్ ఆఫీస్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పోస్టు కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ప్రతి ఉద్యమకారుడుని గుర్తించి ప్రతి ఒక్కరికి 250 చదరపు గజముల స్థల%శీ% ఇవ్వాలని,జార?ండ్ తరహాలో 25,000 రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఉద్యమకారుడి కుటుంబానికి 10 లక్షలు రూపాయల సబ్సిడీ రుణాలను ఎలాంటి పూచీకత్తు లేకుండా బ్యాంకుల నుండి ఇప్పించాలని అన్నారు.ప్రతి ఉద్యమకారుడిని ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇవ్వాలని దాని ద్వారా రైలు, బస్సులలో ఉచితముగా ప్రయాణించుటకు సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రభుత్వం కల్పించే పథకాలలో ఉద్యమకారులకు వారి కుటుంబ సభ్యులకు ప్రాధాన్యత కల్పించాలని కోరుచూ పోస్టు కార్డు ఉద్యమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మందాటి సుదర్శన రెడ్డి, సుదగాని వెంకటేశ్వర్లు, ఎండి నయీమ్, నాగండ్ల భాస్కర్, ఊడుగుల వెంకన్న, మంద యాకూబ్ రెడ్డి, మునావత్ సేవిలాల్, మునావతి లక్ష్మణ్ తేజావత్ సంతోష్, రావు రాజిరెడ్డి, చిలుముల్ల యాకయ్య, మాలోతు దేవేందర్, ముత్యం రవి, తాళ్ల పెల్లి స్వామి, పరమేశ్వర్, బోడ పట్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**- షేర్ ఎన్జీవో మొబిలైజర్ జన్ను ప్రభాకర్.**



**రాయపర్తి/ఫిబ్రవరి21 (జర్నలిస్ట్ వార్త):** బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని షేర్ ఎన్జీవో మొబిలైజర్ జన్ను ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి లో షేర్ ఎన్జీవో జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్ పోజిషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీలో సూర్య గ్రామైక్య, శివసాయి గ్రామైక్య సంఘం మహిళలకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ బాలికలకు వాహనం చేసినట్లయితే లక్ష రూపాయల జరిమానాతో పాటు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు. బాలికలు సోషల్ మీడియా పరంగా చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు.మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, మానవ అక్రమ రవాణాకు గురికావొద్దని అన్నారు. బాలికలపై జరిగే అఘాయిత్యాలకు 90% తెలిసిన వారి ద్వారానే జరుగుతున్నాయని అందుకే అప్రమత్తంగా ఉండాలని ఉన్నారు. మైనర్ మైనర్ బాలికలను వేధించిన అసభ్యంగా ప్రవర్తించిన టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా 100 సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఎ సీసీ పావని, సి ఎ యాకయ్య, సంఘం అధ్యక్షురాలు స్రవంతి, ఐత పూలమ్మ, సంఘం సభ్యులు చెడుపాక సారమ్మ, గారే మాధవి, గారే పద్మ,మాచర్ల సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

**- రికార్డు, బిల్లుబుక్స్ పరిశీలించిన పోలీసులు**

**- నకిలీ మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు - పర్వతగిరి సీఐ రాజగోపాల్**



పర్వతగిరి/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపుల్లో శుక్రవారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. వ్యవసాయ శాఖ అధికారి సహకారంతో ఫర్టిలైజర్ షాపుల్లోని ఎరువులు, విత్తనాలు, రికార్డులు, బిల్లు బుక్స్ విక్రయాల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పర్వతగిరి సీఐ రాజగోపాల్ మాట్లాడుతూ ఫర్టిలైజర్ షాపుల వద్ద రైతులు ఎలాంటి మెటీరియల్ కొనుగోలు చేసిన వారికి రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని చెప్పారు. రైతులకు విక్రయించే ఎరువులు, విత్తనాలు నాణ్యమైనవి మాత్రమే విక్రయించాలని అన్నారు. ఒకవేళ నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మకాలు చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షాపుల వద్ద విత్తనాలు కావచ్చు, లేదా ఎరువులు కావచ్చు రైతులు ఏదీ కొనుగోలు చేసిన తప్పనిసరిగా ఆ షాపు యొక్క రసీదు తీసుకునే అలవాటు అలవర్చుకోవాలన్నారు. ఒకవేళ ఏదైనా కొనుగోలు చేసిన మెటీరియల్ నాణ్యత లేక వ్యవసాయంలో ఆటంకం ఏర్పడితే, కనీసం వారిని మందలించే అవకాశం ఉండదని రైతులు గుర్తించాలన్నారు. వ్యవసాయ శాఖ నిబంధనలకు లోబడి ఫర్టిలైజర్స్ యాజమాన్యం షాపులు నిర్వహించుకోవాలన్నారు. వారి వెంట ఎస్సై ప్రవీణ్, పోలీస్ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.


## కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి


మృతుని ఫైల్ ఫోటో

రాయపర్తి/ఫిబ్రవరి21(జర్నలిస్ట్ వార్త):
కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి చెందిన ఘటన రాయపర్తి మండలం మైలారం గ్రామంలో చోటు చేసుకుంది. శుక్రవారం స్థానికులు తెలిపిన వివరాల మేరకు మైలారం గ్రామానికి చెందిన అబ్బటి నర్సింహరెడ్డి (45) కుటుంబ కలహాలతో మనోవేదనకు గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు భావిస్తున్నారు. మృతునికి భార్య శిల్ప, కుమారుడు, కూతురు ఉన్నారు. నర్సింహరెడ్డి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఫోటోగ్రాఫర్స్ పై దాడి చేసిన వారిని శిక్షించాలి

### -ఫోటోగ్రఫీ మండల అధ్యక్షుడు అశోక్



రాయపర్తి/ ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త): ఫోటోగ్రాఫర్స్ పై దాడి చేసిన వారిని శిక్షించాలని ఫోటోగ్రఫీ మండల అధ్యక్షుడు పొగులకొండ అశోక్ అన్నారు. దాడి చేసిన వారిని శిక్షించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని జేతురా%శీ% తండా లో గురువారం వివాహ వేడుకలో ఫోటోలు తీస్తున్న ఫోటోగ్రాఫర్స్ పై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు.ప్రజలకు ఒక తీపిగుర్తులు అందచేసే ఒక ఫోటోగ్రాఫర్స్ మీద దాడి చేయడం తప్పు అని దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇక నుండి ఎక్కడైనా ఫోటోగ్రాఫర్స్ పై దాడి జరిగితే సహించేది లేదు అని అన్నారు ఈ కార్యక్రమములో బుర్గు నవీన్,అకారపు విష్ణు , మల్లేష్,రాజేష్,భరత్,నరేష్ ప్రభాకర్,రామన్న తదితరులు పాల్గొన్నారు.

## టీబి రహిత గ్రామాలుగా మార్చడమే లక్ష్యం

కల్లూరు/ఫిబ్రవరి21జర్నలిస్ట్ వార్త): మండలంలోని ప్రతి గ్రామాన్ని టీబి రహిత గా మార్చడమే లక్ష్యంగా ముందుకు పోవడం జరుగుతుందనికల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టీబీ నోడల్ అధికారి రామారావు అన్నారు. శుక్రవారం కల్లూరు పీహెచ్ సి పరిధిలో గల కిష్టయ్య బంజార గ్రామ పంచాయతీలో టీబీ వ్యాధిపై అవగాహన నిర్వహించారు. టీబీ వ్యాధి లక్షణాలున్న వారి నుంచి నమూనాలు సేకరించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూఖమ్మం జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. నవ్యకాంత్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి పంచాయతీని టీ.బి. ఫ్రీ పంచాయతీగా మార్చడం



కోసం టీబీ నిర్మూలన విభాగంలోని టీబీ చికిత్స సూపర్వైజర్ వై.సురేష్, ల్యాబ్ సూపర్వైజర్ సంజీవ్ కుమార్, వైద్య సిబ్బంది సహకారంతో ఈ కార్యక్రమాని నిర్వహించడం జరుగుతుందన్నారు. కిష్టయ్య బంజార గ్రామపంచాయతీని టీబీ ఫ్రీ పంచాయతీగా మార్చేందుకు ప్రజలు టీబీ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలనితెలిపారు , టీబీ రాకుండా ఉండడానికి తగు జాగ్రత్తలు, తీసుకోవాల్సిన పౌష్టిక ఆహార%శీ% గురించి వివరించారు. టీబీ వ్యాధి అంటరాని వ్యాధి కాదని అంటువ్యాధి మాత్రమేనని, దగ్గినప్పుడు తుమ్మినప్పుడు నో టికి కర్చీఫ్ అడ్డుపెట్టుకోవడం వల్ల టీబీ వ్యాధి పక్కవారికి వ్యాపించదు అని తెలిపారు. వ్యాధికి సంబంధించిన మందులు,పరీక్షలు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ టీ.వీ సత్యనారాయణ, ఏఎన్ఎం విజయలక్ష్మి నిర్మల,ఆశా కార్యకర్తలు రాణి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఈ- పాస్ ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం చెయ్యాలి

### ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ

పెనుబల్లి/ఫిబ్రవరి21(జర్నలిస్ట్ వార్త):
ఈ- పాస్ ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం చెయ్యాలని అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు.శుక్రవారం పెనుబల్లి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పెనుబల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి యూరియా స్టాక్ పరిశీలించారు. ఈ-పాస్ యంత్రాల ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం జరగాలని అన్నారు. ప్రతి మండలంలో యూరియా స్టాక్ ను రైతులకు అందుబాటులో పెట్టామని, ఎక్కడా కొరత లేదని తెలిపారు. అనంతరం ఎడ్ల బంజార గ్రామంలో పర్యటించిన రైతులతో ముచ్చటించారు. రైతులు సాగు చేస్తున్న



పంట వివరాలు, వస్తున్న దిగుబడి, మద్దతు ధర, సన్న వడ్లకు బోనస్ వివరాలు తెలుసుకున్నారు. ఆయిల్ పామ్, ఇతర హార్టికల్చర్ పంటలతో రైతులకు వచ్చే అదనపు లాభాలను రైతులకు వివరించారు.అనంతరం పెనుబల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని



సందర్శించి ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం అందిస్తున్న సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణను పరిశీలించారు. సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవడంలో గల లాభాలను అదనపు కలెక్టర్ బాలికలకు వివరించారు.
ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాబార్డ్ ఉన్నత స్థాయి కమిటీ సమావేశం

### - డిసిసి బ్యాంకుల పురోగతిపై సమీక్షించిన టీజీ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు







హైదరాబాద్/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త): హైదరాబాద్ లోని నాబార్డ్ ప్రధాన కార్యాలయంలో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (నాబార్డ్) ఆద్వర్యంలో శుక్రవారం ఉన్నత స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి (ప్రిన్సిపాల్ సెక్రటరీ) వ్యవసాయ సహకార శాఖ ఎమ్.రఘునందన్ రావుతో పాటు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ధరణి పోర్టల్ సమస్యలు, జిల్లాలోని డిసిసిబి బ్యాంకుల పని తీరు, బలహీనంగా ఉన్న బ్యాంకుల పురోగతి, సహకార క్రెడిట్ సంస్థల ఆర్థిక స్థితి, అభివృద్ధిపై సహకార సంస్థల బలోపేతం, వ్యవసాయ రుణాలు, పాక్స్ లను మల్టి సర్వీస్ సెంటర్ లుగా మార్చడంపై వారు సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఆర్సిఎస్ లు సురేంద్ర మోహన్, శ్రీనివాస రావు, నాబార్డ్ సిజిఎం ఉదయ్ భాస్కర్, టీజీ క్యాబ్ సిజిఎం జ్యోతి, టీజీ క్యాబ్ ఎండీ గోపి(ఐఎఎస్) ఆర్బీఐ డిజీఎం ప్రభుతి సమల్, నాబార్డ్, టీజీ క్యాబ్, ఆర్బీఐ అధికారులు తదితరులు ఉన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యం

### - బిజెపి మండల అధ్యక్షులు చల్లా నాగులు



**తల్లాడ/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త):**
బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని తల్లాడ మండల పార్టీ అధ్యక్షులు చల్లా నాగులు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్సీ పొంగులేటీ సుధాకర్ రెడ్డి హాజరు కాగా వారికి తల్లాడ బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈనెల 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బిజేపి అభ్యర్థి నలగొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ సత్తుపల్లి నియోజకవర్గం పర్యటనలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకి పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం రైతుల సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను తెలుసుకుని కేంద్ర ప్రభుత్వానికి తెలియచేసి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర్ రావు, పాలేరు నియోజకవర్గం కన్వీనర్ నున్న రవి, వైరా నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, బిజెపి జిల్లా నాయకులు ఆపత్తి వెంకట రామారావు,బిజెపి నాయకులు బాలాజీ నాయక్, రాయల రమేష్, గోలమందలు నరేష్, నున్నపనేని శారద, సంగీతం సాయి చందు, మల్లెడు, వెంకటేశ్వర్లు చల్లా నరసింహారావు, చౌడ నాగేశ్వరరావు, కటికి నరసింహారావు, కామేపల్లి వీరయ్య, వీరేందర్, వేము అశోక్, ఉదయగిరి రామారావు, వేమిరెడ్డి, బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సుందర్ రాజ్ యాదవ్ గెలుపు కోసం కృషి చేయాలి

### - బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త): నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ శుక్రవారం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ సతీమణి ఆశాజ్యోతి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశాజ్యోతి మాట్లాడుతూ ఈ సమాజ నవ నిర్మాణంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకం అన్నారు. అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ప్రైవేటు, ప్రభుత్వ ఉపాధ్యాయుల



సమస్యలు పరిష్కారం కావాలంటే మీ మొదటి ప్రాధాన్యత ఓటు 19వ నెంబర్ లో వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల్లో బీసీ సంఘాలు, ఉపాధ్యాయులు, ఉద్యమకారులు, సామాజిక సంఘాలు బలపరిచిన అభ్యర్థి ఎస్ సుందర్ రాజ్ యాదవ్ ను గెలిపించుకోవడం కోసం నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ కుమార్ యాదవ్, నియోజకవర్గ నాయకులు మరుపల వీరస్వామి కురుమ, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి, నర్సంపేట మండల నాయకులు ఎల్లబోయిన కుమారస్వామి, నల్లబెల్లి మండల నాయకులు చల్లా నారాయణ, ప్రమోద్ కుమార్, గంధ్రకోట రాకేష్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

తల్లాడ/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం రంగంబంజర గ్రామ శివారులోని ప్రధాన రహదారిపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించి ఒకరు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం టివియస్ ద్విచక్ర వాహనంపై వెళుతున్న బొగ్గుల వెంకట రెడ్డి అనే వ్యక్తిని లారీ ఢీ కొట్టిందని చెబుతున్నారు. ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహన దారుని కొంత దూరం ఈడ్చుకుంటూ ముందుకు వెళ్లడంతో వెంకట రెడ్డి రెండు ముక్కలుగా విడిపోయాడని, జరిగిన ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడని చెబుతున్నారు.

## కోడి పందెం రాయుల్లను పట్టుకున్న పోలీసులు



**కల్లూరు/ఫిబ్రవరి21(జర్నలిస్ట్ వార్త):**
మండల పరిధిలో పేరువంచ రెవిన్యూ గ్రామ నందు గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద నమ్మదగిన సమాచారం మేరకు పేరువంచ గ్రామ శివారుణ రోడ్డు పక్కన గల ఖాళీ స్థలంలో శుక్రవారం మధ్య హ్నాం రెండు గంటల సమయంలో కోడిపందాలు ఆడుతున్న చింతకాయల నరసింహారావు తండ్రి చిన్న రాములు ముగ్గు వెంకటాపురం గ్రామం, అద్దంకి రామకృష్ణ తండ్రి దుర్గారావు పేరువంచ గ్రామం అను వ్యక్తులను పట్టుకోగా మరి కొంతమంది పారిపోయినరని వారి వద్ద నుండి (8) మోటర్ సైకిల్, రెండు కోడిపుంజులను ,రెండు కోడి కత్తులను మూడు సెల్ ఫోన్ లను, డబ్బులు 1400/- రూపాయలను పట్టుకొని ఇద్దరు వ్యక్తులను ఆధీనంలోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగినది ఎస్సై డి హరిత తెలిపారు .

## విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదు


### - ప్రజలకు మేలైన వైద్య సేవలు అందించడమే కర్తవ్యం
### - వరంగల్ జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి బి. సాంబశివరావు

వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త): వైద్య వృత్తిలో కేవలం ప్రజలకు మేలైన వైద్య సేవలు అందించడమే డాక్టర్ల కర్తవ్యమని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి. సాంబశివరావు అన్నారు. శు క్రవారం ఇంచార్జ్ డిప్యూటీ డిఎంహెచ్ఓ బాధ్యతలు నిర్వర్తిస్తున్న డాక్టర్ మోహన్ సింగ్ ని డిప్యూటీ డిఎంహెచ్ఓ బాధ్యతల నుంచి తొలగించినట్లు వారు ఓ ప్రకటన ద్వారా వెల్లడించారు. నల్లబెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యాధికారి డాక్టర్ బుష్



ఆచార్య పత్రికి ఇంచార్జ్ డిప్యూటీ డీఎంహెచ్ఓ బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం మోహన్ సింగ్ పై కొన్ని పత్రికల్లో వచ్చిన ఆరోపణలపై ప్రక్షాళన చేసి, అనంతరం వారిని తొలగించడం జరిగిందన్నారు. వైద్య వృత్తిలో ఎలాంటి ఆరోపణలు వచ్చినా సహించే ప్రసక్తి లేదని పేర్కొన్నారు. అనంతరం చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ బి. సుమన్ టీబి ప్రోగ్రాం అధికారిగా, దుగ్గొండి ప్రాథమిక వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కె. రాకేష్ కి నల్లబెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు వారి విధులకు సమయపాలన పాటించి, ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఏ ఉద్యోగి అయినా సరే..ఎలాంటి ఆరోపణలు రాకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

## ఇంటర్ విద్యార్థినీ బలవన్మరణం



**ఖమ్మం/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థినీ శుక్రవారం ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. స్థానిక సమాచారం మేరకు ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న డి. యోగ నందిని (17)సం:రాలు అనే విద్యార్థినీ కాలేజీ హాస్టల్‌లోని తన గదిలో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. ఉదయం 6.30 గంటలకు గమనించిన తోటి విద్యార్థులు హాస్టల్ సిబ్బందికి సమాచారం అందించారు. అప్రమత్తమైన సిబ్బంది హుటాహుటిన ఆమెను పట్టణంలోని ప్రభుత్వ హాసుపత్రికి తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె చనిపోయినట్లు నిర్ధారించారు. హాస్టల్ సిబ్బంది జరిగిన విషయాన్ని ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేశారు. జరిగిన విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు హాస్పిటల్ వద్ద ఆందోళకు దిగారు. ఆమె కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తుంది.